# మనం

## అనంతపురం/శ్రీ సత్యసాయి జిల్లా

సోమవారం | ఫిబ్రవరి 06 | 2023 | పేజీలు 08




## "గృహ సారథులకు" శిక్షణ

- ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

02

### సంఘం ముసుగులో

# అక్రమ వసూళ్లు

- పాల్పడుతున్న స్థానిక సిఐటియు నాయకురాళ్లు లావణ్య, పార్వతి
- ఒక్కో సెంటర్ లో ఆయా, కార్యకర్త నుండి రూ. 700 వసూళ్లు
- సంవత్సరానికి 3 నుండి 4 వేల రూపాయలు అక్రమ వసూళ్లు

02





# అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం.

ప్రతి ఒక్కరికి మేలు చేసే విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్

- ఫోన్ ట్యాపింగ్ ఎక్కడా లేదు
- జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర కార్మిక, ఉపాధి, ఫ్యాక్టరీస్ శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి మేలు చేసే విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర కార్మిక, ఉపాధి, ఫ్యాక్టరీస్ శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ పేర్కొన్నారు.

02





### పుణ్యక్షేత్రాల్లోనూ..

# రాజకీయాలు

శ్రీఅశ్వర్థ నారాయణ స్వామి తిరుణాళ్లలో సేవా కార్యక్రమాలకు రాజకీయ రంగు

పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో ఉచిత మజ్జిగ, త్రాగునీరు పంపిణీ

ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి రాకతో పంపిణీని అడ్డుకున్న పోలీసులు

మొదట బోర్డులు తొలగించాలని.. ఆ తర్వాత పంపిణీ ఆపాలంటూ ఆదేశాలు

ఆలయాల వద్ద కూడా రాజకీయాలు చేస్తున్నారంటూ వైసీపీ నేతల తీరుపై ప్రజల విమర్శలు

02

03

## బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవం...



## చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యం

మిగతా 04 ▸▸

## పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు..!

06

# పుణ్యక్షేత్రాల్లోనూ.. రాజకీయాలు





**అనంతపురం, ఫిబ్రవరి 5 మనంన్యూస్ :**

గుడి లేదు.. బడి లేదు.. ఎక్కడైనా తమ ఆధిపత్యం ఉండాలంటూ వైసీపీ నేతలు చేస్తున్న రాజకీయాలు పతాక స్థాయికి చేరుకుంటున్నాయి. ప్రత్యేకించి రాప్తాడు నియోజకవర్గంలో వైసిపి నాయకులు అన్నిచోట్ల రాజకీయాలు ప్రదర్శిస్తూ ప్రజల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు. తాజాగా సోములదొడ్డిలో శ్రీఅశ్వర్థ నారాయణ స్వామి తిరుణాళ్లలో జరిగిన ఒక సంఘటన మీద ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం నగర సమీపంలోని సోములదొడ్డిలో ఆదివారం శ్రీఅశ్వర్థ నారాయణ స్వామి తిరుణాళ్ల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎలాంటి తాగునీరు కానీ, ఇతర సదుపాయాలు కల్పించలేదు. ఎప్పటిలానే ఈసారి కూడా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో స్థానిక టిడిపి నాయకులు ఉచితంగా మజ్జిగ, తాగునీరు పంపిణీ చేపట్టారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వందలాది మందికి మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. అయితే మధ్యాహ్న సమయంలో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి రాకతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఎమ్మెల్యే వస్తున్నారని పోలీసులు మజ్జిగ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని తొలగించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. అయితే ఉదయం నుంచి లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకు అంటూ.. స్థానిక టిడిపి నాయకులు ప్రశ్నించారు. కానీ పోలీసులు వినకపోవడంతో ఫ్లెక్సీలు తొలగించారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వెళ్లిన తర్వాత.. ఇక్కడ ఉన్నటువంటి కేంద్రాన్ని మరోచోటికి మార్చాలంటూ పోలీసులు ఒత్తిడి తెచ్చారు. ఎంతోమంది భక్తులకు ఉపయోగకరంగా ఏర్పాటు చేసిన మజ్జిగ, మంచినీటి కేంద్రాన్ని ఎందుకు మార్చాలంటూ టిడిపి నాయకులు ప్రశ్నించారు.

దీనికి పోలీసులు మాత్రం మరొకచోట పంపిణీ చేస్తే చేయండి.. లేకుంటే తీసివేయండి.. అంటూ హుకుం జారీ చేశారు. దీంతో నిర్వాహకులు కేంద్రాన్ని రద్దు చేశారు. అప్పటి వరకు ఉన్న మజ్జిగ, తాగునీరు పంపిణీ ఆగిపోవడంతో భక్తులు ఒకింత ఇబ్బందికి గురయ్యారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆదేశాలతోనే ఇలా చేశారంటూ టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటు ప్రజలు అయితే దేవాలయాల వద్ద కూడా ఏంటి.. ఈ రాజకీయాలు అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇటీవల రాప్తాడు నియోజకవర్గంలో గ్రామాల్లో ఏ చిన్న కార్యక్రమం జరిగిన ఇలాంటి రాజకీయాలే చేస్తున్నారంటూ చాలా మంది విమర్శలు చేశారు. ఓట్ల సమయంలో చూపించాల్సిన రాజకీయా లు ఇలా ఆలయాల వద్ద జాతర్లలోను వైసీపీ నాయకులు తమ అధిపత్యా న్ని ప్రదర్శించడం సరైన చర్య కాదని పలువురు అభిప్రాయపడ్డారు.



# "గృహ సారథులకు" శిక్షణ

**లేపాక్షి, మనం న్యూస్ ఫిబ్రవరి 5 :**

లేపాక్షి మండలం కేంద్రంలో కన్వీనర్ నారాయణ స్వామి ఆధ్వర్యంలో అన్ని సచివాలయాల పరిధిలో నూతనంగా ఎంపిక చేసిన "గృహ సారథులకు" శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇంచార్జ్ "మహమ్మద్ ఇక్బాల్" విచ్చేశారు. అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రజలకు చేరే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆయన తెలిపారు .. రాబోయే ఎలక్షన్లలో పార్టీ గెలుపు ఎలక్షన్ గా ప్రతి ఒక్కరు పని చేయాలని సీఎం ఆశయాలను కొనసాగించాలని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ స్వామి, జడ్పీటీసీ బాణాల శ్రీనివాసరెడ్డి, స్థానిక సర్పంచ్ ఆదినారాయణ, వైస్ ఎంపీపీ లు అంజినరెడ్డి, లీలావతి, సర్పంచ్ సంఘము అధ్యక్షులు అశ్వర్థనారాయణ గారు,మాజీ సర్పంచ్ ప్రభాకర్ గౌడ్,మండల సర్పంచులు వేణుగోపాల్ రెడ్డి, మంజునాథ్, వసుందర, ఎంపీటీసీలు. ప్రభాకర్, భాగ్యమ్మ చంద్ర ప్రసాద్, ఆదినారాయణ, నాగరాజు, వైస్ సర్పంచులు, పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు, మండలంలోని అన్ని పంచాయతీ సచివాలయ కన్వీనర్ లు, వాలంటీర్ లు, గృహసారథులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరికి మేలు చేసే విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్

**కదిరి ఫిబ్రవరి 05 మనం న్యూస్:**



ఆదివారం కదిరి పట్టణంలో నూతన పట్టణ పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, కదిరి ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ పి.బసంత్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ తో కలిసి నూతన పోలీస్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ప్రతి గ్రామం లో ప్రజలకు మేలు చేసే విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ వారిని అన్ని విధాలా ఆదుకుంటున్నారన్నారు. ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేశారని అంటున్నారని అయితే ఆయన తెలుగుదేశం పార్టీకి వెళ్లాలనే ఉద్దేశంతో ఆరోపణలు చేస్తున్నారని, ఫోన్ ట్యాపింగ్ అనేది ఎక్కడా లేదన్నారు. నారా లోకేశ్ చేస్తున్న పాదయాత్రకు ఆదరణ లేదని, జనం తక్కువగా వస్తున్నారన్నారు. లోకేశ్‌కు పాదయాత్ర తరం కాదన్నారు.

ఈ కార్యక్రమంలో కదిరి డిఎస్పి భవ్య కిషోర్, పట్టణ సిఐ తుమ్మిశెట్టి ఎస్సై ఇసాఖ్ అహ్మద్, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంఘం ముసుగులో అక్రమ వసూళ్లకు


- సంఘంలో ఉన్న 120 సభ్యులను డైవర్ట్ చేసి తెల్ల కాగితంలో సంతకాలు
- వీటిపై బీఎంఎస్ అంగన్వాడి లీడర్లు ధ్వజం
- సిఐటీయు నాయకురాళ్ళ పై బీఎంఎస్ అంగన్వాడి లీడర్ల ధ్వజం.

**కణేకల్లు, ఫిబ్రవరి 5, మనం న్యూస్ :**

మండల సిఐటియు నాయకురాళ్లు లావణ్య, పార్వతి,సంఘం ముసుగులో ఆయా, కార్యకర్తల నుండి అక్రమ వసూళ్ల కు పాల్పడుతున్నరని బీఎంఎస్ నాయకురాళ్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిజా,కోశాధికారి గీత,మండల అధ్యక్షురాలు సుభాషిణి వారిపై మండిపడ్డారు. ఆదివారం వీటిపై మండల కేంద్రంలోని శ్రీ చిక్కణ్ణేశ్వర కళ్యాణమండపంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి కార్యకర్తల నుండి అక్రమ వసూళ్లను వీడనాడాలని హితవు పలికారు.గతేడాది మృతి చెందిన అంగన్వాడి కార్యకర్త లక్ష్మీదేవికి న్యాయం చేయాలని బి ఎం ఎస్ తరఫున బాధిత కుటుంబానికి అండగా నిలబడడం జరిగిందని. దీనిపై మాపై లేని పోనీ అభాండాలు వేసి సీడీపీఓ.ఎల్లమ్మ పై బీఎంఎస్ సంఘం సభ్యులు ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేశారని. దీనిపై తెల్ల కాగితం లో సిఐటియు సభ్యులు 120 మందితో సంతకాలు చేయించి తహశీల్దార్ కు పిర్యాదు పత్రం అందించారు. ఈ విషయం పై ఆ 120 మందిని కలిసి ఆరా తీసామని,లీడర్లు బలవంతం చేస్తే సంతకాలు చేశాం కానీ అసలు విషయం తెలియదు అని ఆ సభ్యులు తెలిపినట్లు వారు తెలిపారు. గతేడాది విజయవాడ ధర్నా పేరిట ఒక్కొక్క సెంటర్ నుండి వేల రూపాయలు అక్రమ సొమ్మును సిఐటియు అధ్యక్షురాలు పార్వతి, లావణ్య దిగమింగా రని, విధులలో భాగంగా ఏవైనా ప్రమోషన్లు వచ్చిన, బాలింతలు, గర్భిణీ స్త్రీ ల రికార్డు బుక్కులు పలు వాటిపై 3 లేదా 4 సార్లు అక్రమ వసూళ్లు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి వాటిపై ప్రతిసారి ప్రశ్నించే వాళ్ళమని, ఇలాంటి అక్రమ వసూళ్ల ను భరించలేకే తాము కొన్ని నెలల క్రితం బీఎంఎస్ సంఘం లో చేరమన్నారు.గత నెల లో కూడా కణేకల్లు సెక్టార్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాల్లో కార్యకర్త,ఆయా కలిపి రూ.700 చొప్పున అక్రమ వసూళ్లే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఇలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడే మీరు మా సంఘం గురించి మాట్లాడే అర్హత మీకు లేదని మాపై లేనిపోని అబండాలు వేస్తే సహించేది లేదని హెచ్చరించారు.



## ఎస్సై కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే...



గోరంట్ల ఫిబ్రవరి 5 మనం న్యూస్ : అనంతపురం జి ఆర్ గార్డెన్ లో ఆదివారం జరిగిన గోరంట్ల ఎస్సై బాబు కుమారుని వివాహ వేడుకల్లో శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్నారాయణ, మాలగుండ్ల మల్లికార్జున, గోరంట్ల సిఐ సుబ్బరాయుడు, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి హాజరయ్యారు. వీరితోపాటు మండల వైసీపీ నాయకులు విజయసింహారెడ్డి, ఆదినారాయణ రెడ్డి, బాబు, దివాకరరెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించారు.

## నారా లోకేష్ పాదయాత్రకు సంఘీభావం

**సింగనమల, ఫిబ్రవరి 5 మనం న్యూస్ :**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా సంఘీభావం తెలిపినట్లు సింగనమల నియోజకవర్గం మండలం నాయకులు చెందిన టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఎమ్మెస్ రాజు పెదనాగముని చెన్నాయుడు దాల్ వీర్ నారాయణ స్వామి మొండిపోగుల ఎర్రి స్వామి నల్లప్ప తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో జూదాలపై పోలీసుల పటిష్ట చర్యలు

- గత నెలలో 21 గేమింగ్ కేసులు నమోదు
- జూదరుల నుండి రూ.15,44,750/- ల నగదు, 33 వాహనాలు, 29 సెల్ ఫోన్లు సీజ్

**అనంతపురం, ఫిబ్రవరి 5 మనంన్యూస్ :** పేద, సామాన్య ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేసే పేకాట, మట్కా, తదితర జూదాల కట్టడి కోసం జిల్లా పోలీసులు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి గారి ఆదేశాల మేరకు పోలీసు యంత్రాంగం పేకాట, మట్కా నియంత్రణలపై ప్రత్యేక నిఘా వేశారు. ఆయా పోలీసులతో పాటు జిల్లా కేంద్రం నుంచీ ప్రత్యేక బృందాలను పంపి దాడులు చేయించారు. జిల్లా వ్యాప్తంగా... గత నెలలో 21 గేమింగ్ కేసులు నమోదు చేశారు... ఈ కేసుల్లో 182 మందిని అరెస్టు చేశారు. జూదరుల నుండీ రూ. 15,44,750/- ల నగదు, 33 వాహనాలు, 29 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

# బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవం...

**బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 5, మనం న్యూస్ :**



మండల కేంద్రంలోని కొండమీద రాయని బ్రహ్మోత్సవం గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ఆలయ కమిటీ వారు ఎంతో ఘనంగా నిర్వహించారు, ప్రతి ఏటా మాగ శుద్ధ పౌర్ణమి నాడు జరిగే ఈ బ్రహ్మోత్సవానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చి బ్రహ్మాండ నాయకుని రథోత్సవంలో పాల్గొని బ్రహ్మాండ నాయకుని కనులారా వీక్షించి మనసారా వేడుకుని బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం ఇక్కడ ఆనవాయితీగా జరుగుతున్న దృశ్యం. కోరిన కోరికలు తీర్చే కొండమీద రాయుని బ్రహ్మోత్సవం కన్నుల పండుగ వీక్షించి బ్రహ్మాండ నాయకుని రథోత్సవంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని తరిస్తున్నారు, గోవింద నామస్మరణతో పురవీధుల గుండా స్వామి వారి రతాన్ని లాగుతుంటే గోవిందా గోవిందా అనే నామస్మరణతో గ్రామం మొత్తం భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ భగవంతుని దర్శించుకుని భగవాన్ నామస్మరణ లో తరిస్తున్నారు. ముందుగా ఉదయం నుంచి హోమ కార్యక్రమాలు జరిపి అనంతరం రథోత్సవ మహోత్సవానికి శ్రీకారం చుట్టి కొండమీద రాయుడుని పురవీధుల గుండా తిప్పుతూ రథోత్సవ కార్యక్రమాన్ని చేపడతారు, ఈ రథోత్సవం ఎప్పటినుంచి మొదలయ్యిందని గ్రామంలోని కొంతమంది పెద్దలను అడిగితే 1336 లో బుక్కరాయలు హరిహరరాయలు, కాలం నుంచే ఈ బ్రహ్మోత్సవం కన్నుల పండుగలా జరుగుతుందని గ్రామంలోని పెద్దలు తెలియజేశారు, రథోత్సవ కార్యక్రమాన్ని వీక్షించడానికి వచ్చిన భక్తులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం మా అదృష్టమని లోకాలనేలే కోనేటి రాయుడు బ్రహ్మోత్సవం వీక్షించడం పూర్వజన్మ సుకృతం అని బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవం గ్రామంలోని పెద్దలు గ్రామస్తులు ఆలయ కమిటీ వారు ప్రతి ఏటా ఎంతో అంగరంగ వైభవంగా జరిపించడం బుక్కరాయసముద్రం గ్రామం చేసుకున్న అదృష్టమని రథోత్సవం అనంతరం భక్తులు తెలియజేశారు, అంతేకాకుండా వైకుంఠ నాథుడు వైకుంఠం వదిలే ఇలా చేరాడేమో అనిపించేలా జరిగే ఈ ఉత్సవంలో పాల్గొనడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని భక్తులు అభివర్ణించారు, ఈ మహోత్సవ కార్యక్రమానికి పోలీస్ వారు పెద్ద ఎత్తున బందోబస్తు నిర్వహించడం విశేషం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఎంతో జాగ్రత్తగా విధులు నిర్వహించడం ఎంతో అభినందించదగ్గ విషయమని భక్తులు పోలీస్ వారిని కొనియాడారు, అనంతరం అర్చకులు మాట్లాడుతూ బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవాలు మా చేతుల తో నిర్వహించడం మాకు ఎంతో ఆనందంగా ఉందని అర్చకులు తెలియజేశారు, కోరిన కోర్కెలు తీర్చే కోనేటి రాయుడు పురవీధుల గుండా తిరుగుతుంటే చూసిన కళ్ళు ఎంతో తన్మయత్వంతో ఊగిపోతాయని రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అర్చకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వృద్ధులకు నిత్యావసర సరుకులు కోసం 10,116/- మరియు నూతన వస్త్రాలు పంపిణీ



**అమడగూరు, మనం న్యూస్, ఫిబ్రవరి 05:**

అమడగూరు మండల పరిధిలోని గాజులపల్లి వద్ద ఉండే శ్రీ మాతృ శ్రీ వృద్ధాశ్రమం లో ఆదివారం వృద్ధులకి నవ వస్త్రాలు దుస్తులు పంపిణీ చేసి ఆశ్రమానికి 10వేల 116 రూపాయలు నగదును ప్రకటించినట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, సూచించారు.ఆయన వృద్ధాశ్రమంలో ఆదివారం పాత్రికేయులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీజాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర అత్యంత దిగ్విజయంగా జరగాలని ఎటువంటి ఆటంకాలు అడ్డంకులు జరగకుండా దేవుని ఆశీస్సులు చిన్నారులాంటి వృద్ధులు ఆశీస్సులు ఆయన పైన ఉండాలని అనంతపురం నగర శివాలయంలో 151 కొబ్బరికాయలు మొక్కుబడి తీర్చుకొని యువగలం పాదయాత్రలో పాల్గొని వడ్డెర్ల సంఘం తరఫున తమ శక్తి వంచన పార్టీకి అనుకూలంగా పార్టీ గెలుపుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కృషి చేస్తామని అనంతపురం ఉమ్మడి జిల్లాలో వడ్డెర్లు అధిక సంఖ్యలో ఉన్నారని వారు పార్టీ కోసం రాత్రింబగళ్లు కష్ట పడతున్నారని నారా లోకేష్ కి క్లుప్తంగా వివరించా మని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వడ్డెర్లకు రాష్ట్రవ్యాప్తంగా గతంలో చెప్పినటువంటి ప్రతి సంక్షేమ పథకాన్ని తానే ముందుండి అమలు పెడతామని హామీ ఇచ్చారని అనంతపురం నగర టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు వడ్డే సిమెంట్ పోలన్న మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్రకు కొంతమంది అధికారులు అడ్డంకులు చేస్తున్నారని అలాంటి అడ్డంకులు తొలగించడానికి ఇలాంటి పుణ్య సేవా కార్యక్రమాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనాథ ఆశ్రమాలకు వృద్ధాశ్రమాలకు మా వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని శ్రీ వెంకటేశ్వర బోర్ వెల్స్ తరపున మా వంతు సకల సహాయాలు అందిస్తామని ఎవరైనా అనారోగ్యంగా బాధపడుతుంటే వెంటనే మాకు స్పందిస్తే మా బోర్ వెల్స్ తరుపున మా వంతు ఎంతో కొంత సహాయం అందిస్తామని మాకు ముందుండి సలహాలు అందిస్తున్న ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జెరుపిటి కృష్ణమూర్తి,టి. ఎన్.టి.యు.సి.అధికార ప్రతినిధి దళవాయి పెదమారెప్ప సలహాలు ఎప్పుడూ మేము స్వీకరిస్తామని వారి స్ఫూర్తి మాకు నిదర్శనంగా తీసుకుంటామని వృద్ధాశ్రమ నిర్వహకురాలు అరుణ జోతిని శాలువాలు పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వడ్డెర నాయకులు ఇందుకూరి పల్లి ఉత్తన్న,టీడీపీ మహిళా నాయకురాలు మస్తానమ్మ, అనంత పురం నగర తెలుగు యువత ఉపాధ్యక్షులు దళవాయి వెంకటేష్, సంఘీ, మనీష్, సాగర్, నాగేంద్ర, రాము, మండల వడ్డెర్లు వృద్ధులు తదితరులు భారీ సంఖ్యలోపాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటుండగా కుటుంబ సభ్యులను పరామర్శించిన

## శింగనమల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బండారు శ్రావణి

**శింగనమల, ఫిబ్రవరి 5 (మనం న్యూస్):**



మండలం పరిధిలోని గ్రామాలలో తెలుగుదేశం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఈ.నరసాపురం గ్రామం టీడీపీ కార్యకర్త వడ్డే నాగేశ్వర్ రావ్ భార్య తులసమ్మ రోడ్డు ప్రమాదం లో గాయపడి అనంతపురం లోని ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటుండగా అక్కడికి వెళ్లి పరామర్శించి శింగనమల మండలం నాయనవారి పల్లి గ్రామం టీడీపీ కార్యకర్త మండ్ల నాగమ్మ గారు ఆరోగ్యం బాగలేనందున అనంతపురం లోని హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటుండగా కుటుంబ సభ్యులను పరామర్శించిన శింగనమల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బండారు శ్రావణి ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మారెంపల్లి భీమక్క వైకుంఠ సమారాధన

- కుటుంబ సభ్యులను పరామర్శించి
- అమ్మ ఆత్మకు శాంతి చేకూరాలి
- కుటుంబ సభ్యులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బండి కిష్టప్ప

**కణేకల్, ఫిబ్రవరి 05, మనం న్యూస్,**

మండల పరిధిలోని మారెంపల్లి గ్రామానికి చెందిన ఎస్. భీమక్క మృతి చెందిన విషయం అందరికీ విధితమే.ఇందులో భాగంగా నేడు కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన వైకుంఠ సమారాధన కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు ఎన్ బండి కిష్టప్ప పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులతో కలిసి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆ భగవంతుడు అమ్మ ఆత్మకు శాంతి చేకూర్చి ఆమె ఆత్మకు స్వర్గంలో స్థానం కల్పించాలని ప్రార్థిస్తూ అందరం ఆ దేవుడిని కోరుకుందామని,అమ్మ ప్రేమ, అనురాగం, ఆప్యాయత, ఆదరాభిమానాలకు ఈ జగత్తులో మరేదీ సాటి కాదని అమ్మ ఇచ్చిన జన్మ బంధంతో అందరం రుణపడి ఉన్నామని ఆమె రుణం తీరని లోటు అని,ఇది అందరం గుర్తుంచుకొవాలని తల్లిదండ్రులకు ముఖ్య ప్రాధాన్యత నిచ్చి కొంతైనా వారి రుణం తీర్చుకోవాలని సూచించారు. గత నెల 26న భీమక్క మృతి చెందిందని ఆమె కుమారులు మాదన్న, చిన్న తిమ్మప్ప, నాగరాజు, మారెన్న ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులు తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, మిత్రులు కురబ గురు మాల్ శ్రీనివాసులు, భీమప్ప, కంసాలి విజ్జి ఉన్నారు.

# బసనపల్లిలో మమేకం కార్యక్రమం



**హిందూపురం మనం న్యూస్ ఫిబ్రవరి 5 :** ప్రజాభివృద్ధి ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి వైఎస్ఆర్సిపి నాయకుడు స్వర్గీయ చౌలూరు రామకృష్ణారెడ్డి అక్క వైఎస్ఆర్సిపి నాయకురాలు మధుమతి రెడ్డి నిర్వహిస్తున్న మమేకం కార్యక్రమంలో భాగంగా ఆది వారం సాయంత్రం హిందూపూర్ రూరల్ బసన పల్లి గ్రామాన్ని సందర్శించి ప్రజా సంక్షేమం గూర్చి ప్రజా సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో కలిసి మధుమతి రెడ్డి వీధి వీధి కలిగి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఏ విధంగా ఉన్నాయి వాటి వల్ల సంతృప్తిగా ఉన్నారా ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలతో అడిగి తెలుసుకున్నారు గత టిడిపి ప్రభుత్వం హయాంలో మాయమాటలతో కాలం గడిపి ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేశార నీ మధుమతి రెడ్డి పేర్కొన్నారు అయితే ప్రస్తుత సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన మాట మేరకు ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉండి కుల మత వర్గ పార్టీల క తీ తంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని తెలిపారు మాయమాటలు చెప్పే టిడిపిని నమ్మకుండా ప్రజలకు సేవ చేసే వైఎస్సార్ సీపీ నమ్మి రాబోవు ఎన్నికల్లో మద్దతు పలకాలని ఆమె ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపీపీ రత్నమ్మ,వైస్ ఎంపీపీ, రామాంజి,ఎంపీటీసీ కృష్ణవేణి,సింగల్ విండో రంగనాథ్,సుధాకర్ రెడ్డి,నారాయణ రెడ్డి,గోపాల్ రెడ్డి,స్టోర్ రమేష్,జగదమ్మ, ప్రమీలమ్మ, సుజాత, యాస్మిన్, వనజ, శ్రీనివాస్ రెడ్డి, బాలరెడ్డి, తిమ్మి రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ ఆదినారాయణ రథోత్సవం.





**• రథోత్సవానికి ఇరు రాష్ట్రాల నుండి తండోపతండాలుగా భక్తులు.....**

**కూర్మగిరి క్షేత్రం శ్రీ ఆదినారాయణ కొండ...**

గోరంట్ల, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) : మన భరత ఖండంలో మహిమాన్విత క్షేత్రాలు ఎన్నో వున్నాయి. వాటిల్లో మన కూర్మగిరి కూడ మహిమాన్విత పుణ్య క్షేత్రము. ఈ క్షేత్రములోగల శ్రీలక్ష్మీ ఆది నారాయణస్వామి ప్రభావ మహిమలు వేయిసాలు కలుగల ఆ ఆది శేషునికైన శక్యము కాదు. కూర్మ కృతి తాబేలు ఆకారంలో వున్న ఈ కొండను కూర్మగిరి అనడం అతిశయోక్తికాదు. ఈ కూర్మగిరిలో ప్రకృతి సిద్ధముగా ఏర్పడిన గుహలో లోక కల్యాణార్థమై శ్రీ లక్ష్మీ ఆదినారాయణ స్వామి త్రికోణాకార శిలా మూర్తిగా అవతరించి భక్త జనమనో భీష్టములను నెరవేరుస్తు వెలసియున్నాడనుటలో ఏలాంటి సందేహము లేదు ఇక్కడి వాతావరణము ప్రకృతి సౌందర్యము జనాకర్షణగా వుండి తపో భూమిగా విరాజిల్లుతూ వున్నది. ఇక్కడికి వచ్చే భక్తులే అనుభవిస్తూ ఆనందమగ్నులవుతున్నారు కాబట్టి వేరుగా చెప్ప వలసిన పని లేదు. ఈ దివ్య క్షేత్రం కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా గుడిబండ తాలూకాలోని ఎల్లోడు గ్రామం వద్ద ఆదినారాయణ కొండ( కూర్మగిరి ) ఈ క్షేత్రం ఆంధ్రప్రదేశ్ శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తూరు మండలం సరిహద్దు ప్రాంతంలో ఈ కూర్మ క్షేత్రం ఉంది. ఈ క్షేత్రంలో ప్రతి సంవత్సరం మాఘ మాసం మూడవ ఆదివారం శ్రీ లక్ష్మీ ఆదినారాయణ స్వామి రథోత్సవం కర్ణాటక ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది. ఈ రథోత్సవ



కార్యక్రమానికి ఆంధ్ర కర్ణాటక రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున భక్తులు ప్రజలు తరలివస్తారు. కర్ణాటక ప్రాంతం కంటే ఇక్కడకు ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల భక్తాదులు చుట్టు ప్రక్కల గ్రామాల వాసులు ఎడ్లబండ్లపై స్వామి సన్నిధిలో వచ్చిన భక్తాదులకు భోజన వసతులు,పానకాలు,తీర్థప్రసాదాలు విరివిగా దానధర్మాలు చేస్తూఉంటారు. ఇక్కడ పలు సంఘాల రథోత్సవం మూడు రోజులకు ముందే అక్కడికి చేరుకుని సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆర్యవైశ్య సంఘాలైతే వందల దంపతులచే సత్యనారాయణ వ్రత కార్యక్రమాలు, మహిళలకు వడిభాల కార్యక్రమాలు, ఇంకా స్వామివారికి వేరే కార్యక్రమాల తో ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తారు. ఈ శ్రీ లక్ష్మీ ఆదినారాయణ స్వామి విశిష్టతను ఆలయ పురోహితులు శ్రీ హరిశర్మ వివరిస్తూ..... ఇక్కడ పురాతన కాలంలో ఈ స్థలంలో కూర్మ మహాముని తపస్సు చేసిన స్థలమని అందుకోసమే ఈ గిర్రులకు కూర్మ గిరి అని పేరుందని, పరిశీలిస్తే ఎటువైపున చూసిన తాబేలు ఆకారంలో ఉంటుందని, అదే ఈ కొండకు గల విశేషమని, ఇక్కడ శ్రీ లక్ష్మీ ఆదినారాయణ స్వామి స్వధీయ లీలా వైభవ పేతుడై ఉన్నాడని, ఇక్కడ స్వామిని ఎవరు ప్రతిష్టించింది కాదని, ఇక్కడ స్వామి తనంతట తానే ఉద్భవించినటువంటి స్థలమని. ఆదివారంవిశిష్టమైన రోజు అని, ఇక్కడ ప్రతి ఆదివారం చుట్టుపక్కల ప్రాంతాల వారు ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉంటారని, ఈ క్షేత్రం యాత్రస్థలంగా యువతి యువకులు ఎక్కువగా వస్తూ ఉంటారని, ఇక్కడ ప్రతి సంవత్సరం మాఘ మాసంలో మూడవ ఆదివారం విశేషంగా అంగ్రంగ వైభవంగా బ్రహ్మ రథోత్సవం జరుగుతుందని, ఈ లక్ష్మీ ఆదినారాయణ స్వామి ఆలయంలో బ్రాహ్మణ సంఘం ఆర్యవైశ్య సంఘం దేవాంగం సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం, ఇంకాచాలా సంఘాల సభ్యులు ప్రతి సంవత్సరం ఇక్కడికి వెళ్లి వారి బంధుమిత్రులతో మూడు రోజుల క్రిందటే అక్కడకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉంటారని, ఈ సంఘాల తరపున బ్రహ్మోత్సవానికి వచ్చే భక్తులందరికీ షడ్ర సోపేతమైన భోజనాలు తీర్థప్రసాదాలు అందజేస్తారని పురోహితులు తెలిపారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో చుట్టుప్రక్కల గ్రామాల వారు వారి ఇంటి దేవుడైనందువల్ల వారు ఆనవాయితీగా ఎడ్లబండ్ల పైన ట్రాక్టర్లలలో వచ్చి ఇక్కడ పానకాలు బక్తాదులకు పోస్తూ ఉంటారు,





చోళ శెట్టిపల్లి గ్రామానికి చెందిన ప్రస్తుతం హిందూపురం పట్టణంలో కాంటాక్ట్ మేస్త్రి గా ఉన్న వెంకటేశప్ప కుమారుడు తిప్పన్న స్వామివారి పై ట్రాక్టర్లో పోస్టు తన భక్తిని చాటుకుంటూ స్వామిని మాకు ఆయురారోగ్యాలు ఉండాలని కోరుకుంటూ ఉంటానని తెలిపారు. అదేవిధంగా చిక్బల్లాపూర్ పట్టణానికి చెందిన కేటీ నారాయణప్ప కుటుంబం ఆనవాయితీగా దాదాపు వందల సంవత్సరాల నుండి ఆనవాయితీగా పానకాలు భోజన వసతి భక్తాదులకు సమకూర్చున్నట్లు నారాయణప్ప కుటుంబ సభ్యులు తెలిపారు.

---

# పురం లో ఘనంగా వెంకటరమణ స్వామి బ్రహ్మరథోత్సవ వేడుకలు





**హిందూపురం మనం న్యూస్ ఫిబ్రవరి 5**

హిందూపురం పట్టణంలో ఆశేష భక్తులు నడుమ శ్రీ పేట వెంకటరమణ స్వామి బ్రహ్మరథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేదమంత్రాలతో మూ ల విరాట్ శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వాముల వారికి అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామి ఉత్సాహ విగ్రహాలకు వివిధ రకాల పూ లంకరణ గావించి మేళ తాళాలతో భక్తాదులు ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామివారిని ఆలయం వద్ద నుండి రథోత్సవం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి రథోత్సవం పై అధిరోహించారు అనంతరం ఆశేష భక్తుల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు గోవిందా గోవిందా అనే నామస్మరణంతో బ్రహ్మరథోత్సవాన్ని ప్రధాన వీధి గుండా ఊరేగించారు ఈ కార్యక్రమంలో పలువురు భక్తాదుల పాల్గొని రథోత్సవం వేడుకలు తిలకించి రథోత్సవం పైకి మిరియాలు దవనం అరటి పళ్ళు విసిరి తమ భక్తిని చాటుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు దాతల సహకారంతో భక్తాదులకు అన్నదానం తాగునీరు మజ్జిగ పెసర బ్యాళ్లు ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తాదులకు కనీస సౌకర్యాలు కల్పించారు బ్రహ్మరథోత్సవ వేడుకల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా టూ టౌన్ సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ ఏపీ ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ నవీన్ నిశ్చల్ టిడిపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక భక్తాదులతో పాటు గౌరీబిదనూర్ బెంగళూరు బాగేపల్లి మడకశిర తదితర ప్రాంతాల భక్తాదులు పాల్గొన్నారు.

# చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యం

**• యువ గళం పాదయాత్రలో దివ్యాంగుడు**

**• పాదయాత్రలో 400 రోజులు పాల్గొంటా**

**• టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజనేయులు**



**ఓబుల దేవర చెరువు ఫిబ్రవరి 5 మనం న్యూస్:**

తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు ఆశాకిరణం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రకు సంఘీభావంగా తాను కూడా 400 రోజులు పాదయాత్రలో పాల్గొన్నారు దివ్యాంగుడు రామాంజనేయులు వివరాల్లోకి వెళ్తే టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజనేయులు మనం దినపత్రిక కదిరి ఆర్ సి ఇంచార్జ్ తో చరవాణిలో మాట్లాడుతూ తెలిపిన వివరాల మేరకు తన స్వస్థలం అమడుగురు మండలం నిలువురాతి పల్లి తన పేరు రామాంజనేయులు తాను పుట్టుకతోనే దివ్యాంగుడని తాను టీఎన్ఎస్ఎఫ్ లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రస్తుతం ఉన్నానని తన లక్ష్యం చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యమని అందుకోసమే నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రకు 400 రోజులు ఆయన వెంట నడుస్తానని ఆయన మనం దినపత్రిక విలేకరితో మాట్లాడారు, పాద యాత్ర ప్రారంభించిన రోజు నుంచి ఈరోజు వరకు తాను పాదయాత్రలో ఈరోజు 10వ రోజు అని పాదయాత్రలో నారా లోకేష్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించా లంటే తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అనేకమంది నారా లోకేష్ కు వినతి పత్రాల రూపంలో అందజేస్తున్నారని నారా లోకేష్ ప్రతి అడుగు పూలబాటలాగా పాదయాత్ర సాగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# వృద్ధులకు సరుకులు, నూతన వస్త్రాలు పంపిణీ

**అనంతపురం, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**

ఆమడగూరు మండల పరిధిలోని గాజులపల్లిలో గల మాతృశ్రీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు నూతన వస్త్రాలతో పాటు నిత్యవసర సరుకులు కోసం 10,116లు నగదు అందించినట్లు టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా ఎలాంటి అడ్డంకులు జరగకుండా దేవుని ఆశీస్సులతో పాటు, వృద్ధుల ఆశీర్వాదాలు యువనేతకు ఉండాలన్న ఉద్దేశంతో వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశామన్నారు. టిడిపి బీసీ సెల్ నగర అధ్యక్షులు సిమెంట్ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాల్లో వడ్డెర్లు అత్యధికంగా ఉన్నారని, తెలుగుదేశం పార్టీ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్న విషయాన్ని యువ నేత నారా లోకేష్ దృష్టికి తీసుకెళితే.. ఈసారి ఎన్నికల్లో వడ్డెరలకు సముచిత స్థానం కల్పిస్తామని హామీని ఇచ్చారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే గతంలో చెప్పిన ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తామని తనను కలిసిన వడ్డెర నాయకులకు నారా లోకేష్ వివరించారన్నారు. ఆయన చేపట్టిన పాదయాత్ర జయప్రదంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశామన్నారు. ఉమ్మడి జిల్లాలో అనాథ, వృద్ధ ఆశ్రమాలకు తమ వంతు సేవా కార్యక్రమాలు శ్రీ వెంకటేశ్వర బోర్వెల్ అసోసియేషన్ తరపున చేపడుతున్నామని తెలిపారు. అలాగే ఎవరైనా అనారోగ్యంతో




బాధపడుతుంటే, వైద్య ఖర్చుల నిమిత్తం తమను సంప్రదిస్తే.. మా వంతుగా కొంతమేర సహాయం చేస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా తమను ముందుండి నడిపిస్తున్న వడ్డెర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెరిపిటి కృష్ణమూర్తి, టీఎన్టీయూసీ అధికార ప్రతినిధి దలవాయి పెద్ద మారెప్పల సలహాలు, సూచనలు తామెప్పుడు స్వీకరిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతిని శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో వడ్డెర నాయకులు ఇందుకూరి పల్లి ఉత్తన్న, టిడిపి మహిళా నాయకురాలు మస్తానమ్మ, అనంతపురం నగర తెలుగు యువత ఉపాధ్యక్షులు దలవాయి వెంకటేష్, సంఘీ, మనీష్, సాగర్, నాగేంద్ర, రాము తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరి దేవి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కదిరి, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**

తలుపుల మండలం, బట్రేపల్లి నందు శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జాతరలో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్దారెడ్డి, కదిరి నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర జానపద మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ కొండవీటి నాగభూషణం పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమ్మవారి జాతరలో పాల్గొన్న భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి చల్లని దీవెనలతో రాష్ట్ర ప్రజలంతా ముఖ్యంగా కదిరి నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో, పాడిపంటలతో జీవించాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమ్మవారి దీవెనలతో రాష్ట్రంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టే విధంగా ఆ అమ్మవారి కరుణ కటాక్షం ప్రసాదించాలని, వారు ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వంక స్థలంలో నిర్మాణాలు ఆపాలి



**అనంతపురం, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**

నగరంలో అక్రమ కట్టడాలు నిర్మించడం వల్ల భారీ వర్షాలు కురిసినప్పుడు పలు కాలనీలు నీట మునుగుతున్నాయని, కావున వంక స్థలాలలో అక్రమ కట్టడాలను ఆపాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటనారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలోని రజక నగర్ కాలనీలో డీ పట్టా ఉందంటూ.. వంక స్థలంలో నిర్మాణం చేపడుతున్నారన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా యువజన కాలనీ, రంగస్వామి కాలనీ, సోమనాథ్ నగర్, రజక కాలనీ వరదనీటిలో మునిగిపోయాయన్నారు. దీంతో ఇండ్లల్లోని నిత్యవసర వస్తువులన్నీ నీటిలో మునిగిపోవడంతో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. వంకలు వెడల్పు లేకపోవడం, సైడ్ వాల్స్ ఏర్పాటు చేయకపోవడం వల్ల ఈ ఘటన చోటు చేసుకుందని అర్థమవుతుందన్నారు. వరద ముంపు గురైనప్పుడు ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చి పరామర్శించడమే కానీ.. పటిష్ట చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వంక వెడల్పు చర్యలు చేపట్టి.. సైడ్ వాల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రజక కాలనీలో వంక స్థలంలో నిర్మిస్తున్న ఇంటి పనులను నిలుపుదల చేసి, డీ పట్టాను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# వేడుకలుగా సాగిన కోట మల్లేశ్వర రథోత్సవం

**బళ్లారి, ఫిబ్రవరి 05, మనం ప్రతినిధి :**



నగర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ కోటి మల్లేశ్వర స్వామి రథోత్సవాలు ఆదివారం అత్యంత వేడుకలుగా జరిగాయి. ఉదయం ఆలయంలో స్వామివారికి నిర్మాల్య విసర్జన, పంచామృత అభిషేకం, మహాభిషేకం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించి అనంతరం స్వామివారికి నానావిధ పరిమళ పత్ర పుష్పాలతో అలంకరించారు. ఉత్సవ మూర్తులను పల్లకిలో ఉంచుకొని దేవస్థానం ప్రాకారం చుట్టూ ఊరేగింపు నిర్వహించారు. బళ్లారి సిటీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి ఉత్సవమూర్తుల పల్లకిని స్వయంగా మోసి రథోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఉత్సవమూర్తులను మడుగు తే రుసు భక్తాదులు కలిసి లాగారు. సాయంత్రం తీరు వీధి వద్ద గల పూలతో అలంకరించిన వందలాది మంది భక్తాదులు హరహర మహాదేవ్, శంభో శంకర, జై పరమేశ్వర, నమఃపార్వతీ పరమేశ్వర లాంటి వినాదాలతో నగర వీధిలో లాగారు. ఈ సందర్భంగా భక్తాదులు పండ్లు, పుష్పాలు, టెంకాయలు స్వామివారికి అర్పించారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు నగర ప్రజలు సాహిత్యవేతలు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం పొందారు.

# పాదయాత్రతో కదిలిన వీరబ్రహ్మయ్య శిష్యులు

**కణేకల్, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**

మండల పరిధిలోని యర్రగుంట గ్రామంలోని శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి శిష్యులు ఆదివారం ఉదయం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వామి వారు వైయస్సార్ జిల్లా కందిమల్లయ్య పల్లెలో చాలా కాలం నివసించి జీవిత చరిత్రను రచించిన మహనీయుడని, సాంద్రసింధు వేదనుపేర ఎంతో ప్రఖ్యాతి గాంచిన కాలజ్ఞానాన్ని యావత్ ప్రపంచానికి తత్వ బోధ చేసిన మహానుభావుడని ఈయన 1608లో జన్మించి 1693లో సజీవ సమాధి నిష్టనొందినారని. ఆనాటి నుండి ఈనాటి వరకు సమాజంలో జరిగే ప్రతి ఆశ్చర్యకర సంఘటనలను ప్రతినిత్యం ప్రజలు ఆనాడు మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి చెప్పినవి జరుగుతాయని ప్రతి వారి నోట తరచు వింటూనే ఉంటామని, స్వామివారి మఠానికి కులమతాలకు అతీతంగా చేరుకొని స్వామివారిని కొలుస్తారని, జీవ సమాధి నుండే భక్తుల కోరికలు తీరుస్తాడని అన్నారు. ఆనాడు కందిమల్లయ్య పల్లెగా పిలిచే వారు నేడు బ్రహ్మయ్య మఠముగా పిలుస్తున్నారని, అలాగే ప్రతి ఏటా జరిగే మహాశివరాత్రి వేడుకలలో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయని, ఇందులో భాగంగానే నేడు శిష్యులమైన మేము స్వామివారి మఠానికి యర్రగుంట గ్రామం నుండి దాదాపు 40 మంది దాకా గత



మూడు సంవత్సరాల నుండి శివరాత్రికి ముందే పాదయాత్ర చేపట్టి పలు పుణ్యక్షేత్రాలను దర్శించుకుంటూ స్వామివారి మఠానికి మహాశివరాత్రి నాడు చేరుకొని స్వామివారి దర్శించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామివారి శిష్యుడు హనుమంతప్ప, చిన్న బజ్జీలు, మంజునాథ తిప్పే రుద్రా తిప్పేస్వామి, సుంకప్ప మారుతి, సతీష్, పోతప్ప, ఆనందు, వన్నూరు స్వామి, తిమ్మప్ప, శ్రీకాంత్, శ్రీధర్, బాలరాజ్, కేశవ, సురేష్, రంగనాథ, తిప్పేస్వామి, వన్నూరు స్వామి, శివ, ఉమేష్, నీలకంఠ, రామాంజి, తలారి రంగన్న, మండల తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన మండల సొసైటీ అధ్యక్షుడు



**విడపనకల్లు, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**

రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని విడపనకల్లు మండల సొసైటీ అధ్యక్షుడు శ్రీరాములు కలిశారు. మండలంలోని రైతు సమస్యల పై మిరప, పత్తి ఇన్సూరెన్స్ అమౌంట్‌లో గురించి చర్చించారు. మిగిలిన ఇన్సూరెన్స్ అమౌంట్ రైతుల ఖాతాలో జమ చేయాలని, సొసైటీకి రావాల్సింది నిధులు వచ్చేలా చూడాలని విన్నవించారు. రైతుల కోసం ఎరువులు గాని, విత్తనాలు గాని సక్రమంగా సరఫరా అయ్యే విధంగా చూడాలని శ్రీరాములు మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పిటిసి, మండల కన్వీనర్ కమిటీ అధ్యక్షుడు భరత్ రెడ్డి పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సతీమణి గృహప్రవేశం



**ఉరవకొండ, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**

పట్టణంలోని 10 వార్డు మార్కండేయ స్వామి ఆలయం ప్రక్కన ఆదివారం మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి భువనేశ్వరి గృహప్రవేశం చేశారు. స్థానిక వైస్సార్సీపీ నాయకులతో కలిసి ఆమె ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మార్కండేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ప్రజలకు మరింతగా అందుబాటులో ఉండేందుకు ప్రస్తుతం షిర్డీసాయి నగర్‌లో ఉన్న ఇంటిని ఖాళీ చేసి ఇక్కడికి చేరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వన్నప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గీతమ్మ, నాయకులు ఓబన్న, వేమన్న, కాసుల అంజి తదితరులు ఉన్నారు.

# డాక్టరేట్ అందుకున్న బి.పప్పూరు నారాయణస్వామి

## - అభినందనలు తెలిపిన నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శీన

**అనంతపురం, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**
ఆసియా వేదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఆధ్వర్యంలో తెలంగాణ సారసత్వభవన్ నందు తెలంగాణ ఫిలిం ఛాంబర్ రామకృష్ణ గౌడ్, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా పౌడర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా అనంతపురం జిల్లా నార్పల మండలం బీ.పప్పూరు నాయి బ్రాహ్మణులు మాల్యవంతం నారాయణస్వామి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. గత ఆరు దశాబ్దాలుగా మాల్యవంతం నారాయణస్వామి హార్మోనిస్ట్, కళాకారునిగా, వాస్తు జ్యోతిష్య, ఆధ్యాత్మిక గురువులుగా సేవలు అందిస్తున్నందుకు గాను గౌరవ డాక్టరేట్‌ను అందించారు. నారాయణ స్వామికి నాయి బ్రాహ్మణులు కార్పొరేషన్ డైరెక్టర్



శ్రీనివాసులు, నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# పీఏఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా వైయస్ రమేష్ బాబు



**అనంతపురం, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**
అనంతపురం నగరంలోని స్థానిక అర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఆదివారం సమావేశం జరిగింది. మహాత్మా జ్యోతిరావు పూలే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తూ, రాజ్యాధికారం కోసం బలహీన వర్గాల రాజకీయ చైతన్యం కోసం జరిగే ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర గౌరవాధ్యక్షులు హెచ్.రామచంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా వైఎస్ రమేష్ బాబు, అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడిగా అమిద్యాల హనుమంతులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షుడు ఎండి నాగభూషణ, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వలగొండ రామకృష్ణ, జిల్లా గౌరవాధ్యక్షులు కోటి మల్లేష్, జేఎన్టీయూ అధ్యక్షుడు సాకే నాగప్ప, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఐఎంఎం మహబూబ్ బాష, విశ్వవిద్యాలయాల అధ్యక్షుడు లక్ష్మణరావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆలమూరు రాము, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జేఏసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గోగుల మూర్తి లు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే అనంత

**అనంతపురం, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పార్టీలకు అతీతంగా, కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలోని రుద్రంపేట పంచాయతీలోని విశ్వశాంతి నగర్, మోటూరు ఉదయ్ కాలనీలలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక బుక్‌లెట్లను ప్రతి ఇంటికీ అందజేశారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి తో పాటు సంక్షేమ విప్లవం కొనసాగుతోందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వం తమదని చెప్పారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవతో అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా పెద్దఎత్తున అభివృద్ధి



కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటికే అనంతపురం నగరంతో పాటు పంచాయతీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు దాదాపుగా పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జూటూరు చంద్ర కుమార్, వైస్ ఎంపిపి బాలాజీ, సర్పంచ్ పద్మావతి, ఉప సర్పంచ్ నరేంద్రరెడ్డి, ఎంపిటిసి మహబూబీ, సచివాలయాల కన్వీనర్ ఆలుమూరు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు గౌస్ బేగ్, శ్రీనివాసులు, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, కుళ్లాయప్ప, గోవింద్ రెడ్డి, పురుషోత్తం, తిరుపతి రాయుడు, గోపాల్ రెడ్డి, లచ్చి, పలువురు వార్డ్ మెంబర్లు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అల్ ఇండియా బంజారా సేవ సంఘం నూతన కమిటి ఎన్నిక



## - రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వాసి నాగేనాయక్

**గోరంట్ల, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**
అల్ ఇండియా బంజారా సేవ సంగం రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం పుట్టపర్తి సాయి ఆరామంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అల్ ఇండియా బంజారా సేవ సంగం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా గోరంట్ల పట్టణానికి చెందిన ఎస్.నాగేనాయక్, శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షునిగా గడ్డం తాండ వరుణ్ కుమార్ నాయక్, జిల్లా జనరల్ సెక్రటరీగా కరావులపల్లి తాండ రాజేష్ నాయక్ లను ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేనాయక్ మాట్లాడుతూ.. బంజారా సేవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఆల్ ఇండియా సేవా సంఘం సభ్యులకు, ఆల్ ఇండియా బంజారా సోదరీ సోదరీమణులందరికీ కృతజ్ఞతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ బంజారా కుల ప్రజలను అభివృద్ధి పతంలో నడిపించడానికి నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, బంజారా సమగ్రతను కాపడుతానని, సంఘం, పెద్దలు నిర్దేశించిన నియమాలను పటిస్తానని, బంజారా సంప్రదాయాలను తప్పక గౌరవిస్తానని, బంజారా హక్కుల కోసం పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్త శంకర్ నాయక్, ఎర్ర భాస్కర్ నాయక్, లాయర్ తిప్పేనాయక్, రిటైర్డ్ ఎస్పీలు లక్ష్మనాయక్, చక్రినాయక్, మురళి నాయక్, తదితర పాల్గొన్నారు పాల్గొన్నారు.

## కోట మల్లేశ్వర రథోత్సవంలో ఏపీ ఎంపీ గోరంట్ల మాధవ్



**బళ్ళారి, ఫిబ్రవరి 05, మనం ప్రతినిధి :**
ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బళ్లారి కోటే మల్లేశ్వర రథోత్సవానికి హిందూపురం వైసీపీ నాయకుడు, లోకసభ సభ్యుడు గోరంట్ల మాధవ్ పాల్గొన్నారు. ఆయన బళ్లారిలో వివాహం చేసుకున్న నేపథ్యంలో ఈ ఉత్సవాలకు హాజరైనట్లు సమాచారం. తేరు వీధిలో జరిగిన రథోత్సవానికి, వేడుకల్లోపాల్గొన్న గోరంట్ల మాధవ్, బళ్లారి సిటీ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆకాంక్షి, రావూరు సునీల్‌తో కొంతసేపు ముచ్చటించారు. రాజకీయ పరిణామాలు, కర్ణాటక ఎన్నికలపై చర్చించుకున్నట్టు సమాచారం.

## రంగనాథస్వామి దేవాలయంలో మాఘమాస పౌర్ణమి



**అమరాపురం, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**
అమరాపురం మండలం సరిహద్దులోని శిర తాలూకు బరగూరు సమీపంలోవెలసిన అల్లద శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో ఆదివారం మాఘమాస పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు అర్చకులు హరి స్వామి తెలిపారు. ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపించి ప్రత్యేక అలంకరణచేసి వేద మంత్రాలతో పలు హెూమాలను నిర్వహించారు. మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు, తుమకూరు, శిర, తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**అమరాపురం, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**
అమరాపురం మండలంలో ప్రసిద్ధిగాంచిన శైవలి క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేర సిద్దేశ్వర స్వామి వారికి శనివారం రాత్రి మడకశిర నియోజకవర్గం కుంచిటివక్కలిగ సంఘం అధ్యక్షుడు బి.అనంతరాజు, మాజీ గౌరవ అధ్యక్షుడు హలుకూరు కాంతారాజు తదితరుల ఆధ్వర్యంలో సంఘం కార్యవర్గ సభ్యులు, నాయకులు, కుల బాంధవులు స్వామి వారికి ప్రత్యేక పూజలను జరిపించారు. సంఘం అభివృద్ధి, సముదాయ భవనం నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు శ్రీ సిద్దేశ్వర స్వామి అన్నివిధాలుగా శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని ప్రార్థించి కోరుకున్నారు. మహామంగళ హారతి, తీర్థప్రసాదం స్వీకరించారు. అనంతరం ఆలయకమిటి ఆధ్వర్యంలో అనంతరాజు, కాంతరాజులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు, నాయకులు, యువకులు, కులబాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే భీమరెడ్డి విగ్రహావిష్కరణ

**ఉరవకొండ, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**
స్వర్గీయ ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.భీమ్ రెడ్డి పార్క్ ప్రారంభం, విగ్రహా ఆవిష్కరణ ఉంటుందని ఖో ఖో అనంతపురం జిల్లా ప్రెసిడెంట్ వైఎస్ఆర్సిపి యువనేత వైబిభీమ్ రెడ్డి తెలియజేశారు. ఉదయం 10 గంటలకు గుంతకల్లు కొనకొండ్ల హనుమాన్ జంక్షన్ వద్ద నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంపీలు, ప్రజా నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు బీమా ఫ్యామిలీ అభిమానులకు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరికి ఇదే మా ఆహ్వానం అన్నారు. అందరూ వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

# రాయలసీమ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

- ఉరవకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ రాజేష్
- ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్రను గెలిపించాలని పిలుపు



**కూడేరు, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**
రాయలసీమ అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఉరవకొండ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్‌చార్జ్ కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఆంజనేయులు అధ్యక్షత వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శి చిరంజీవి రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు అశోక్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు, రాయలసీమ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర హాజరయ్యారు. కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు భారీగా పార్టీలోకి చేరారు. వారికి నాయకులు పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందన్నారు. అనంతపురం జిల్లా అభివృద్ధికి కూడా కేంద్ర ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తుందన్నారు. అందులో భాగంగా అనంతపురం కేంద్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు, అనంతపురం జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, అనంతపురం వైజాగ్ కళాశాలకు నిధుల మంజూరు, రూ.995 కోట్ల అంచనా వ్యయంతో జాతీయ రహదారుల నిర్మాణం, గుంతకల్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ, కళ్యాణదుర్గం రాయదుర్గం ప్రాంతాల్లో 30 వేల కోట్ల 6000 మెగా వాట్ల సోలార్ ప్లాంట్ నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. భవిష్యత్తు భారతీయ జనతా పార్టీ దే అని.. కావున ప్రజలు బిజెపిని ఆదరించి.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. అలాగే యువకుడు ఉత్సాహవంతుడైన పశ్చిమ రాయలసీమ నియోజకవర్గం పట్టభద్రుల అభ్యర్థి రాఘవేంద్రకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొనకొండ్ల రాజేష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న అనేక కార్యక్రమాల వల్ల అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. పార్టీ బలోపేతాలికే ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీజేవైఎం అధ్యక్షులు అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. యువత ఆలోచనలో మార్పు వస్తోందని, కుటుంబ పాలనలోనే పార్టీలతో అభివృద్ధి జరగదని ఇప్పుడిప్పుడే వారు గుర్తిస్తున్నారు అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించే భారతీయ జనతా పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**ధర్మవరం, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**
ఉచిత కంటి వైద్య శిబిరం యువర్ ఫౌండేషన్ కోశాధికారి రాధాకృష్ణ మాట్లాడుతూ.. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (బాయ్స్ జూనియర్ కాలేజ్) నందు శ్రీ చక్ర హాస్పిటల్, కర్నూల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరంను ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించారు. అనంతరం యువర్ ఫౌండేషన్ అధ్యక్షుడు వైకే శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ శిబిరంలో కంటి శుక్లములు గల వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించామని అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ/ఈహెచ్ఎస్ నిబంధనల ప్రకారం ఆపరేషన్లు కూడా నిర్వహిస్తామని తెలిపారు. శిబిరానికి 100 మంది రోగులు రాగా, అందులో 50 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. కంటి ఆపరేషన్ ఎంపిక వారిని బస్ లో కర్నూల్ శ్రీ చక్ర హాస్పిటల్ కి పంపించడం జరిగింది. ఆపరేషన్లు వచ్చు పేషెంట్లు రెండు జతలు బట్టలు ఒక బెడ్ షీట్ తీసుకొని వెళ్లారు. యువర్ ఫౌండేషన్ తరఫున ప్రత్యేకంగా శ్రీ చక్ర హాస్పిటల్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ చక్ర హాస్పిటల్ సిబ్బంది నాగార్జున, సుధీర్ రోగులకు కావలసిన సౌకర్యాలని దగ్గరుండి చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు, సుంకు సుకుమార్, చాంద్ బాషా, ఓవీ ప్రసాద్, రమేష్ బాబు, జయరామ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# గుణేహళ్ళిలో కుంచిటివక్కలిగ సభ్యత్వ నమోదు ప్రారంభం



**అమరాపురం, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**
అమరాపురం మండలం హేమావతి పంచాయతీ గునేహళ్ళిలో శనివారం రాత్రి కుంచిటి వక్కలిగ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. తొలి రోజునే గుణే హళ్లిలో 85 మంది సభ్యత్వం తీసుకొన్నారు. కుంచిటిగ సముదాయ భవనం నిర్మాణం కోసం సభ్యత్వంతోపాటు ఉమేష్ రూ.20వేలు, అమ్మాజమ్మ రూ.1000, గిరిరాజు రూ.6900, శివకుమార్ రూ.1000, వీరక్యాతప్ప రూ 3000, శశిధర్ రూ 5000, రాజప్ప రూ.5వేలు, తిప్పేస్వామి రూ.1000, రామచంద్రప్ప రూ రాజన్న రూ.3వేలు, నాగరాజప్ప రూ.1500, ఆనంద్ రూ.1000, నాగేగౌడ రూ.500, ఈరక్యాతప్ప రూ.1000, క్యాతన్న రూ.3వేలు, శ్రీరామప్ప రూ.5వేలు, హనుమంతరాయప్ప రూ.1000, దయానంద రూ.8500 రూపాయలు విరాళంగా అనౌన్స్ చేశారు. సభ్యత్వంతో విరాళంగా అనౌన్స్ చేసిన వారందరికి సంఘం తరపున అధ్యక్షుడు బి.అనంతరాజు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎన్ఆర్ హనుమంతరాయప్ప, విశేష గౌరవ అధ్యక్షుడు బసవనపల్లి ఉగ్రప్ప, మాజీ గౌరవ అధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, రాష్ట్ర కుంచిటివక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ గగన తదితరులు డైరెక్టర్లు, నాయ గుణేహళ్ళి కుంచిటిగ కులబాంధవులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్పస్వామి రథానికి షెడ్డు ఏర్పాటు

**ఓబుళదేవర చెరువు, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**
మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయం ఆవరణలో బ్రహ్మో ఉత్సవ రథం సంరక్షణ రేకుల షెడ్డు ఏర్పాటు పనుల కోసం ఆదివారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. వడ్డివారిపల్లి గ్రామానికి చెందిన దాత బొమ్మిరెడ్డి ఉత్తమరెడ్డి రథం సంరక్షణ కోసం దాదాపు 30 వేలు విలువ చేసే రేకులు, ఇనుప సామాగ్రి అందచేశారన్నారు. ముందుగా మఘుమాసం పౌర్ణమి సందర్భంగా వినాయకస్వామి, సుబ్రహ్మణ్యంస్వామి, అయ్యప్పస్వామి వారికి పసుపు, కుంకుమ, కాయకర్పూరం సమర్పించి అనంతరం భూమిపూజ నిర్వహించి రేకుల షెడ్డు పనులు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.కొత్తపల్లి గిరి, హనుమంతరెడ్డి, సుధాకర్ స్వామి, టైలర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతులు కలిశాలతో ఊరేగింపు



**ధర్మవరం, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**
పట్టణంలోని శివనగర్లో గల అతిపురాతనమైన శివాలయం 'లో శివపార్వతుల కరశాలకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో శివమాల దారులు, భక్తులు స్త్రీలు ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయంలో శివునికి అభిషేకాలు, పంచామృ తాబిషేకం, అర్చనలు చేయించారు. అనంతరం శివపార్వతులు కలిశాలకు పూజలుచేశారు. అనంతరం శివుని ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన బంగారు రథంలో ఉంచడం తోపాటు, రథం ముందు పూజించిన 108 కలిశాలను మహిళలు, 250 మంది శివమాలదారులు ఎత్తుకొని శివాలయం నుండి పరమేశ్వర పంక్షన్ హాల్, దిమ్మిల్సెంటర్, ఫెర్సెషన్, కేశవనగర్, అయ్యప్పస్వామి భజన మందిరం గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గడ్డంవరలక్ష్మి భర్త గడ్డ రంగా, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాల కవాతు



**కదిరి, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**
ప్రజాభద్రత, విశ్వాసాలకు భరోసానిస్తూ జిల్లా పోలీస్ సహకారంతో కొనసాగిన కవాతు జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆదేశాల మేరకు కదిరి డీఎస్పీ భవ్య కిషోర్ ఆధ్వర్యంలో స్థానిక కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద కవాతును ప్రారంభించారు. కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ నుండి మారుతి సర్కిల్, జీవిమాను సర్కిల్, నానా దర్గా ఏరియా, మార్కెట్ ఏరియా, ఈక్బాల్ రోడ్, చౌక్ బజార్, హిందూపూర్ క్రాస్, రాయలసీమ సర్కిల్, వేమారెడ్డి సర్కిల్, అంబేత్కర్ సర్కిల్ వరకు కవాతు కొనసాగింది. ఈ కార్యక్రమంలో హాకింపేట 99వ బెటాలియన్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ వినోద్, అసిస్టెంట్ కమాండెంట్ సతీష్, కదిరి డీఎస్పీ భవ్య కిషోర్, సీఐలు టి.మధు, సూర్యనారాయణ, శంకర్ నాయక్, సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వెంకటేశ్వరస్వామి రథోత్సవం



**అమరాపురం, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :**
మండల కేంద్రమైన అమరాపురంలో ఆదివారం శ్రీ ప్రసన్న లక్ష్మీవెంకటేశ్వర స్వామి రథోత్సవంను భక్తులు కన్నుల పండువగా జరుపుకున్నారు. ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు, ప్రత్యేక హెూమలను స్థానిక ఆర్యవైశ్య సోదర, సోదరిమణులు, యువకులు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. మహా మంగళ హారతి,తీర్థ ప్రసాద విని యోగం గావించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ మూర్తిని రథోత్స వంలో కూర్చుండబెట్ట భక్తులు రథంలాగి తమ మొక్కుబడులను తీర్చు కున్నారు. రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆర్యవైశ్య సంఘం, దేవాల యకమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు, యువకులతో పాటు బెంగళూరు, తుమకూరు, శిర, చళ్ళకెర, హిరియూరు, పావగడ, హిందూపురం తదితర ప్రాంతాలలో నివాసం ఉంటున్న ఆర్యవైశ్య సోదరులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ బలోపేతానికి కన్వీనర్లు మరింత బాధ్యతగా పాటు పడాలి

## - పార్టీ అభివృద్ధికి గ్రామస్థాయిలో సమిష్టిగా కృషి చేయండి : ఎమ్మెల్యే తిప్పేస్వామి



**అగళి, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :** గ్రామస్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు తమవంతు బాధ్యతగా పాటుపడాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి కోరారు. ఆగలి మండలంలోని ఆర్కే కల్యాణ మండపంలో ఆదివారం మండలం సచివాలయాలు కన్వీనర్లు, గృహ సారథులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా సీఎం జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వాదించే దిశగా సచివాలయల కన్వీనర్లు కీలకపాత్ర పోషించాలన్నారు. గ్రామ స్థాయిలో కన్వీనర్లు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. అందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. రెండోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు అందే అవకాశం ఉంటుందన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన నవరత్నాలు పథకాల్లో ఇప్పటికే 95 శాతం సంక్షేమ పథకాలను అమలు పర్చిన సిఎం జగన్మోహన్ రెడ్డికి అన్నివర్గాల ప్రజలు ఆశీర్వాదము అండదండలు ఉన్నాయని, సచివాలయాల కన్వీనర్లు వచ్చే ఎన్నికల్లో వైసిపి గెలుపే ద్యేయంగా సైనికుల్లా అహర్నిశలు కష్టపడి పని చేయాలని, ఎమ్మెల్యే పలు సలహాలు సూచనలు ఇచ్చారు. అదేవిదంగా 25 గృహాలకు ఒక్కొక్క సారధిని గృహ సారథులు పార్టీ గెలుపు కోసం పార్టీ ప్రజా ప్రతినిధులతో నాయకులతో సంప్రదించి సూచనలను సలహాలను తీసుకొని పనిచేయాలని కన్వీనర్లకు సూచించారు. కార్యక్రమంలో కన్వీనర్ మహేంద్రప్ప, మండల బూతు కన్వీనర్ చంద్రప్ప, రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్లు డాక్టర్ దేవరాజు, వైస్ ఎంపీపీ సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సోషల్ మీడియా కన్వీనర్లు, కో కన్వీనర్లు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**రాయదుర్గం, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్‌లో సరిపడ వసతులు లేవని,కాబట్టి ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు, సన్నబియ్యం పంపిణీ, హాస్టల్లో నెలకొన్న మౌలిక వసతులు మెరుగుపరచాలని, అదేవిధంగా బెడ్ సీట్, ట్రంకు పెట్టెలు, పంపిణీ చేయాలనీ పిడిఎస్‌యు రాయదుర్గం డివిజన్ కార్యదర్శి మల్లెల ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ల్యాప్ ట్యాబ్ ఇవ్వాలి.హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్స్‌ను రెగ్యులర్ చేయాలి, సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, పలు హాస్టలలో నాణ్యత లేని భోజనం ఇస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన మెనూ ప్రకారం చెయ్యకుండా నిబంధనలు గాలిలోకి వదిలేస్తున్నారని. తరగతుల గదులలో బెంచీలు, కుర్చీలు, విద్యార్థులకు త్రాగునీరు, పలు పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత కూడా ఉందని, అంతేకాకుండా హాస్టల్‌లో వార్డెన్‌లు కూడా లేని దుస్థితి నెలకొన్నాయని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నా 8వ తరగతి 9వ తరగతి 10వ తరగతి విద్యార్థులకు సైకిల్ కూడ పంపిణీ చేయాలని రాయదుర్గం డివిజన్ కార్యదర్శి ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకుడు మల్లెల ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా సంక్షేమ హాస్టల్‌లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో వైఎస్ఆర్పిపి ప్రభుత్వం కార్యక్రమాలను బహిరంగ సభలను, కార్యక్రమాలను తప్పకుండా అడ్డుకుంటామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు.

# ఈవీఎంల వినియోగంపై అందరికీ అవగాహన కల్పిస్తాం

## - జిల్లా అధికారి పవన్ కుమార్ మాలపాటి



**బళ్లారి, ఫిబ్రవరి 05, మనం ప్రతినిధి :** 2023 విధానసభ ఎన్నికల్లో సమర్థవంతంగా ఈవీఎంల వినియోగం కోసం అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని జిల్లా అధికారి పవన్ కుమార్ మాలపాటి తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఐసిఐఎల్ (ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్) వారు నూతనంగా రూపొందించిన ఈవీఎం మిషన్లు, ఈవీఎం ప్యాడ్లను వినియోగించే విధానాలను గ్రామ గ్రామాలలో సంచరించి తమ సిబ్బంది అవగాహన కల్పిస్తారన్నారు. నూతనంగా రూపొందించిన ఈవీఎంలలో 384 అభ్యర్థుల సంబంధించిన సమాచారం పొందుపరచవచ్చు అన్నారు. జిల్లాలో ఐదు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నట్టు, ప్రతి నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలలో సైతం ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం 2,445 బ్యాలెట్ యూనిట్లు, 1716 కంట్రోల్ యూనిట్, 1857 వీవీ ప్యాట్లు, ఎన్నికల వినియోగానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలను, అధికారులతో కలిసిన సమావేశంలో నూతన ఈవీఎంల వినియోగంపై సమావేశాలు జరిగాయని జిల్లా అధికారి సందర్భంగా తెలిపారు.

# చౌడమ్మ జాతర నందు పాల్గొన్న సీఇసీ సభ్యులు



**కదిరి, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :** తలుపుల మండలం బత్రేపల్లిలో చౌడమ్మ జాతరలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యులు పూల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శంకర్, యూత్ అధ్యక్షుడు ఉత్తా రెడ్డి, సర్పంచ్‌లు ఆది నారాయణ, కొండా రెడ్డి,మనోహర్ నాయుడు, మల్లి నాయుడు, మాజీ జెడ్పీటీసీ సురేంద్ర రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లి నాయుడు, శంకర్ రెడ్డి, విశ్వనాథ్, గాజుల సుబ్బయ్య, చంద్రారెడ్డి, వెంకట రెడ్డి, సర్వేయర్ సలీం, శ్రీరామ్ రెడ్డి, జహీర్, ఓబుల సుబ్బారెడ్డి, ఇర్ఫాన్, హుసేన్ పీరా, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారా లోకేష్ పాదయాత్రకు సంఘీభావం



**ఓబులదేవర చెరువు, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా సంఘీభావం తెలిపినట్లు పుట్టపర్తి నియోజకవర్గం ఓబులదేవర చెరువు కొండకమర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంటరీ మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ జాకీర్ అహ్మద్, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజనేయులు, తెలుగు యువత నాయకుడు కొండే ఈశ్వర్, షామున్ తదితరులు పాల్గొన్నారు.

# వలిమా కార్యక్రమంలో పాల్గొన్న సీఈసీ సభ్యులు



**కదిరి, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :** తలుపుల మండలం పెద్దన్న వారిపల్లిలో బాబ్ జాన్ వలిమా కార్యక్రమంలో వైసీపీ సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శంకర్, యూత్ అధ్యక్షుడు ఉత్తా రెడ్డి, సర్పంచ్ మల్లి నాయుడు, గౌడ్ సంఘం అధ్యక్షుడు శ్రీశైలం రమణ, రోసి రెడ్డి, గాజుల సుబ్బయ్య, చంద్రారెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, వెంకట రెడ్డి, సర్వేయర్ సలీం, శ్రీరామ్ రెడ్డి, ఓబుల సుబ్బా రెడ్డి, హుసేన్ పీరా, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇరుముడితో శ్రీశైలం పాదయాత్ర



**గుంతకల్లు, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :** పట్టణంలోని 25వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బోయ నందీశ్వర్ శివమాల ఇరుముడి కట్టి పాదయాత్రగా శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్బంగా పాతకొత్త చెరువు గ్రామంలో శివమాల దారులకు నందీశ్వర్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఆర్.పవన్ కుమార్ గౌడ్ హాజరై శివ స్వాములకు అన్నం వడ్డించారు.

# స్వర్గీయ భీమిరెడ్డి విగ్రహావిష్కరణకు తరలిరండి

## - ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

**గుంతకల్లు, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :** పట్టణంలోని కొనకండ్ల రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న భీమ్ రెడ్డి పార్కు, స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే వై.భీమ్ రెడ్డి విగ్రహావిష్కరణకు తరలి రావాలని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి రావాలని ఆయన మీడియాకు, ప్రజలకు, అభిమానులకు విజ్ఞప్తి చేశారు. తన తండ్రి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.భీమరెడ్డి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్ర రెడ్డి, మంత్రి గుమ్మనూరు జయరాం, ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్ వంటి విశిష్ట వ్యక్తులు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మీడియా సమావేశంలో తెలియజేశారు.